**<u>ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపీ సీఆర్డీఏ)</u>**

**<u>కమిషనర్ వారి కార్యాలయము, లెనిన్ సెంటర్, విజయవాడ-520002.</u>**

**పత్రికా ప్రకటన**

**తేదీ: 26.09.2025**

**<u>రాజధాని రైతుల నుంచి అర్జీలు స్వీకరించిన సిఆర్డిఏ GRM నోడల్ అధికారి పి.జయశ్రీ</u>**

రాజధాని అమరావతిలో రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం తుళ్లూరులోని సిఆర్డిఏ కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించారు. పలువురు రాజధాని ప్రాంతవాసులు, రైతుకూలీలు తమ అర్జీలను గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మేనేజ్మెంట్(GRM) నోడల్ అధికారి పి.జయశ్రీ గారికి అందజేశారు. అర్జీదారులు అందజేసిన అర్జీలను సాధ్యమైనంత వేగంగా పరిష్కరిస్తామని నోడల్ అధికారి గారు అర్జీదారులకు తెలియజేశారు. సిఆర్డీఏలోని వివిధ విభాగాల అధికారులు గ్రీవెన్స్ డేకు హాజరై అర్జీదారులు తెలియజేసిన ఫిర్యాదులలో పలు ఫిర్యాదులను అక్కడికక్కడే పరిష్కారం చూపారు. తక్కినవి వెంటనే పరిష్కరించాలని, సమస్యలు పరిష్కరించటంలో అలసత్వం వద్దని నోడల్ అధికారి గారు సూచించారు. ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగే గ్రీవెన్స్ డేను రైతులు వినియోగించుకోవాలని ఆమె కోరారు. గ్రీవెన్స్ డేలో 28 ఫిర్యాదులు వచ్చాయన్నారు.

గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులు ఇవి:

1.అమరావతిలో భూమి వ్యవహారాలు = 23

2. సామాజిక సంక్షేమం(ఇంజినీరింగ్) = 3

3. కాంట్రాక్టర్ గ్రీవెన్సులు = 1

4. ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ = 1

గ్రీవెన్స్ డేలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎం.శేషిరెడ్డి, పి.పద్మావతి, బి. శ్రీనివాస నాయక్, జి. భీమారావు, కె.ఎస్.భాగ్యరేఖ, ఎం.శేషిరెడ్డి, డెవలప్మెంట్ ప్రమోషన్ విభాగ జోనల్ జాయింట్ డైరెక్టర్

సి.హెచ్. మధుసూధనరావు, సిఆర్డిఏ సామాజిక సంక్షేమ విభాగ DCDO బొర్రా శ్రీనివాసరావు, తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**కమిషనర్ కార్యాలయం,**

**ఏపీ సిఆర్డిఏ.**

ABN ఆంధ్రజ్యోతి

## రాజధాని రైతుల నుంచి అర్జీలు స్వీకరణ

తుళ్లూరు, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతిలో రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం తుళ్లూరులోని సీఆర్‌డీఏ కార్యాలయంలో శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహించారు. పలువురు రాజధాని ప్రాంతవాసులు, రైతు కూలీలు అర్జీలను గ్రీవెన్స్ రిడ్రస్సల్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారి పి.జయశ్రీకి అందచేశారు. అర్జీదారులు అందచేసిన అర్జీలను సాధ్యమైనంత వేగంగా పరిష్కరిస్తామని నోడల్ అధికారి తెలిపారు. సమస్యలు పరిష్కరించడంలో అలసత్వం వద్దన్నారు. ప్రతి శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరి గే గ్రీవెన్స్ డేను రైతులు వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ కలెక్టర్‌లు ఎం.శేషిరెడ్డి, పి.పద్మావతి, బి.శ్రీనివాస నాయక్, జి.భీమారావు, కె.ఎస్.భాగ్యరేఖ, డెవ లప్‌మెంట్ ప్రమోషన్ విభాగ జోనల్ జాయింట్ డైరక్టర్ సిహెచ్.మధుసూదనరావు, డీసీడీఓ బొర్రా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



రాజధాని రైతుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న అధికారి పి.జయశ్రీ

27/09/2025 | Guntur | Page : 7
Source : https://epaper.andhrajyothy.com